
AKHANDA BHOOMI
అఖండ భూమి
సంచలన దినపత్రిక
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్టాలలో జిల్లా ఇన్చార్జీలు, నియోజకవర్గం ఇన్చార్జీలు, మండల విలేకరులు కావలెను.
జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
కొత్తవారికి అవకాశం కలదు.
మరిన్ని వివరాలకు వెంటనే సంప్రదించండి.

యం. ఈశ్వరయ్య గారు
ఇట్లు
అఖండ భూమి
చీఫ్ ఎడిటర్
కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్
సెల్ : 9441626873,, 8333857773

AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




సంపుటి : 02, సంచిక : 241 కర్నూలు : ఛీఫ్ ఎడిటర్ ఈశ్వరయ్య సెల్ : 9441626873, 8333857773, 10 సెప్టెంబరు 2024 పేజీలు : 8, వెల : రూ. 2

Eswaraiah : Cheif-Edit or Published : Kurnool, nandyala, ananthapuram, Prakasam, bapatla, gunturu, Alluri sitaramaraj, Ambedkar Kona sema, East Godavari, West Godavari, Kakinada, anakapalli,

## వరద బాధితులకు చిన్నారుల విరాళం..

### వీడియో షేర్ చేసిన సీఎం చంద్రబాబు

పశ్చిమగోదావరి జిల్లా పెంటపాడు **(అఖండ భూమి)**



## ప్రకాశం బ్యారేజీ గేట్ల మరమ్మతులు పూర్తి

విజయవాడ



## పూరీ సమీపంలో తీరం దాటిన వాయుగుండం

### ఏపీలోని ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాలపై భారీ వర్షాలు



వైజాగ్ **(అఖండ భూమి)**

పూరీ సమీపంలో వాయుగుండం తీరం దాటింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం క్రమంగా వాయుగుండంగా మారిన విషయం తెలిసిందే. అయితే తీవ్ర వాయుగుండంగా మారి సోమవారం మధ్యాహ్నం ఉత్తర ఒడిషాలోని పూరీ–పశ్చిమబెంగాల్ ప్రాంతం దేగ అల మధ్య తీరం దాటింది. దీంతో మూడు రాష్ట్రాలు ఊపిరిపీల్చుకున్నాయి. అయితే వాయుగుండం ప్రభావంతో ఏపీలోని ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాలపై కొనసాగుతోంది. పలు ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు చోట్ల కాలువకు గండ్లు పడ్డాయి. మరికొన్ని చోట్ల గ్రామాల్లోకి వరద నీరు

# వరద పరిస్థితిపై సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్..

## కలెక్టర్లకు ప్రత్యేక ఆదేశాలు

విజయవాడ **(అఖండ భూమి)**



వరద పరిస్థితులపై కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ క్రమంలోనే వరద ప్రభావిత ప్రాంతాల్లో 9వ రోజు చేపడుతున్న సహాయక చర్యలతో పాటు ఉత్తరాంధ్ర, గోదావరి జిల్లాల్లో వరద ఉధృతిపై సమీక్ష నిర్వహించి.. ఏజెన్సీ ప్రాంతాల్లో భారీ వర్షాలు, వరదలపై మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. కాలువల్లో వరద ప్రవాహాలు, గట్లు పటిష్టతను డ్రోన్ల ద్వారా ఎప్పటికప్పుడు అంచనా వేయాలని, వాహనాలు, వ్యక్తులు వెళ్లలేని ప్రాంతాల్లో డ్రోన్లను వినియోగించాలని చెప్పారు. అలాగే అంటువ్యాధులు ప్రబలకుండా పూర్తి స్థాయిలో పారిశుధ్య చర్యలు చేపట్టాలని, మెడికల్ క్యాంపులు కొనసాగించాలని, వరద ప్రభావిత ప్రాంతాల్లో మిగిలిన 5 టవర్ల పరిధిలో కూడా

### గొల్లప్రోలులో డిప్యూటీ సీఎం.. పర్యటన

### ఏలేరు కాలువకు భారీ గండి

### స్థానికులు వారం రోజులుగా వరద నీటిలోనే

### వరద ప్రవాహం తగ్గే వరకు జిల్లాలోనే

# అవసరమయిన సహాయాన్ని అందిస్తా- పవన్ కళ్యాణ్

కాకినాడ జిల్లా **(అఖండ భూమి)**

కాకినాడ జిల్లా గొల్లప్రోలులో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటించారు. ఏలేరు కాలువకు భారీ గండి పడి స్థానికులు వారం రోజులుగా వరద నీటిలోనే ఉంటున్నారన్న విషయం తెలుసుకున్న పవన్ కళ్యాణ్ హుటాహుటిన గొల్లప్రోలులోని జగనన్న కాలనీకి చేరుకున్నారు. వరద ప్రవాహం ఎక్కువగా ఉండటంతో పడవలో



# ప్రకాశం బ్యారేజీ గేట్లను బోట్లు ఢీకొట్టిన ఘటన

## వైసీపీపై మంత్రి నిమ్మల కీలక వ్యాఖ్యలు

విజయవాడ **(అఖండ భూమి)**

ప్రకాశం బ్యారేజీ గేట్లను బోట్లు ఢీకొట్టిన ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఈ మేరకు పోలీసులు కేసు నమదు చేసుకుని ఇద్దరు బోటు యజమానులైన రామ్మోహన్, ఉషాద్రిని అరెస్ట్ విచారిస్తున్నారు. ఈ క్రమంలోనే జరిగిన ఘటనపై మంత్రి నిమ్మల రామానాయుడు స్పందించారు. ప్రకాశం బ్యారేజీని కావాలనే దెబ్బతీయాలని వైసీపీ



# చేనేత కార్మికుల రుణాల మాఫీకి సీఎం రేవంత్ హామీ

హైదరాబాద్**(అఖండ భూమి)**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేనేత కార్మికులకు తీపి కబురు చెప్పారు. ఈ రోజు హైదరాబాద్ లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ప్రారంభోత్సవంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఇనిస్టిట్యూట్ అవసరం ఉన్నప్పటికి పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని అన్నారు. ఈ అంశం మా దృష్టికి వచ్చిన వెంటనే ఇనిస్టిట్యూట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశామని చెప్పుకొచ్చారు. అలాగే రాష్ట్రంలో రూ.30 చేనేత రుణాలు మాఫీ చేసి చేనేత కార్మికుల రుణ విముక్తులను చేస్తామని.. రైతన్న ఎంత ముఖ్యమో మాకు నేతన్న కూడా అంతే ముఖ్యం అని చెప్పుకొచ్చారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి మీ అన్నగా మీకు అండగా ఉంటానన్నారు. అలాగే తెలంగాణ కోసం పదవిని తృణప్రాయంగా వదిలేసిన కొండా లక్ష్మణ్ బాపూజీది అసలు సిసలైన త్యాగం అని.. త్యాగానికి మారుపేరు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. ఐ ఐ హెచ్ టి కి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలని నిర్ణయించామని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.




## కొల్లేరు వరదలో చిక్కుకున్న ఎమ్మెల్యే కామినేని వాహనం


### తృటిలో తప్పిన పెను ప్రమాదం

కొల్లేరు **(అఖండ భూమి)**

: కైకలూరు కూటమి ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావుకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. ఆయన ప్రయాణిస్తున్న వాహనం కొల్లేరు నీటిలో కూరుకుపోయింది.



## అవినీతి అధికారులపై 'హైడ్రా' కేసులు.. ముందస్తు బెయిల్‌కు పిటిషన్లు



# వరద పరిస్థితిపై సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్..

సిగ్నల్స్ పునరుద్ధరణ త్వరగా చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం బుడమేరు వరద నీటి ప్రభావం కొంత మేరకు తగ్గింది. ఈ రోజు సాయంత్రానికి దాదాపు అన్ని ప్రాంతాలు నీటి నుంచి బయట పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం భారీ వర్షాలు కురిసిన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, కాకినాడ, ఏలూరు, తూర్పుగోదావరి కలెక్టర్లతో మాట్లాడి పలు సూచనలు చేశారు. 'ఎర్రకాల్వకు వరద ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. డ్రోన్ ద్వారా బ్రీచ్ పాయింట్స్ కూడా గుర్తించండి. ఏలేరు రిజర్వాయర్ లోకి వచ్చే ఇన్ ఫ్లో%ూ% అవుట్ ఫ్లో బ్యాలెన్స్ చేసుకోండి. ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల మాత్రమే ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలం" అని సీఎం హెచ్చరించారు.

అనంతరం విజయవాడలో కొన్ని ఇళ్లు మినహా విద్యుత్ పునరుద్ధరణ పూర్తయిందని అధికారులు చెప్పగా మిగిలిన ప్రాంతాల్లో కూడా వేగంగా పనులు పూర్తి చేయాలని సూచించారు. అలాగే ఏలేరు రిజర్వాయర్ కెనాల్స్ పరిధిలో గండ్లు పడే అవకాశం ఉన్న 3 ప్రదేశాలను గుర్తించినట్లు సీఎం దృష్టికి కాకినాడ కలెక్టర్ తీసుకురాగా.. వెంటనే మరమ్మతులు చేయాలని ఆదేశించారు. ఆ తర్వాత విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల కలెక్టర్లు తమ తమ జిల్లాల్లో ప్రస్తుత పరిస్థితులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వివరించారు.

## వరద బాధితులకు చిన్నారుల విరాళం..

### వీడియో షేర్ చేసిన సీఎం చంద్రబాబు

ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడలో భారీ వరదలు వచ్చాయి. దీంతో ప్రభుత్వం యంత్రాంగం మొత్తం అక్కడే ఉండి వరద బాధితులకు అండగా నిలుస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వానికి మద్దతుగా ప్రముఖులు విరాళాలు ప్రకటిస్తున్నారు. ఈ క్రమంలో పశ్చిమగోదావరి జిల్లా పెంటపాడు మండలం పడమర విప్పర్రు లోని శ్రీ విద్యా నికేతన్ పాఠశాలకు చెందిన ఈ చిన్నారులు విజయవాడ వరద బాధితులను ఆదుకోవడానికి తమ పాకెట్ మనీని విరాళంగా ఇచ్చారు. దీనికి సంబంధించిన వీడియోను సీఎం చంద్రబాబు నాయుడు షేర్ చేస్తూ.. ఇలా రాసుకొచ్చారు. ఈ వీడియో నిజంగా నా రోజుగా మార్చేసింది. విద్యార్థులు తమ పాకెట్ మనీని వరద బాధితులకు ఇవ్వడం ద్వారా అసాధారణ కరుణను ప్రదర్శించారు. విద్యార్థుల్లో ఇలాంటి ఉదాత్తమైన విలువలను పెంపొందించడం, అవసరమైన వారి పట్ల శ్రద్ధ వహించడం యొక్క ప్రాముఖ్యతను వారికి బోధించడం కోసం పాఠశాల యాజమాన్యాన్ని నేను అభినందిస్తున్నాను. ఇటువంటి సంజ్ఞలు మానవత్వంపై మన విశ్వాసాన్ని పునరుద్ధరిస్తాయి, దయగల, బాధ్యతగల పౌరుల నేతృత్వంలోని భవిష్యత్తును వాగ్దానం చేస్తాయి" అని సీఎం చంద్రబాబు నాయుడు ట్విట్టర్ లో రాసుకొచ్చారు.

## ప్రకాశం బ్యారేజీ గేట్ల మరమ్మతులు పూర్తి

ఇటీవల ఏపీ, తెలంగాణలో కురిసిన భారీ వర్షాలకు తోడు కృష్ణా నది ఉగ్రరూపం దాల్చి ప్రవహించింది. దీంతో ప్రకాశం బ్యారేజీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అత్యధికంగా వరద వచ్చింది. ఈ క్రమంలో బ్యారేజీ ఎగువ ప్రాంతాల్లో ఉన్న ఇసుక బోట్లు అదుపుతప్పి.. బ్యారేజీ వైపు వేగంగా దూసుకు వచ్చి మూడు గేట్లను ఢీకొట్టాయి. దీంతో బ్యారేజీలోని 67, 69, 70 గేట్ల వద్ద ఉన్న గేట్ల కౌంటర్ వెయిట్లు దెబ్బతిన్నాయి. ఇది గమనించిన అధికారులు నిపుణుల సాయంతో 67, 69, 70 గేట్ల వద్ద దెబ్బతిన్న కౌంటర్ వెయిట్ల మరమ్మతులు ప్రారంభించారు.

కాగా ఈ రోజు మధ్యాహ్న సమయానికి పనులు పూర్తయ్యాయని.. దెబ్బతిన్న స్థానంలో కౌంటర్ వేయిట్ స్థానంలో స్టీల్‌తో చేసిన భారీ కౌంటర్ వెయిట్లు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. కాగా ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణ నది ఉధృతంగా ప్రవహిస్తుంది. ఎగువ ప్రాంతాల్లో శ్రీశైలం, సాగర్, పులిచింతల ప్రాజేక్టుల గేట్లను ఎత్తడంతో ఈ వరద కొనసాగుతుండగా.. ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీ వద్ద ఒకటో ప్రమాద హెచ్చరిక కొనసాగుతుంది.

# ప్రకాశం బ్యారేజీ గేట్లను బోట్లు ఢీకొట్టిన ఘటన

### వైసీపీపై మంత్రి నిమ్మల కీలక వ్యాఖ్యలు

కుట్రలు చేసిందని ఆరోపించారు. ఏదో విధంగా ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలనే పక్కాగా ప్లాన్‌ను అమలు చేశారని ఫైర్ అయ్యారు. కుట్రలతో ఎంతకైనా తెగించే హీన చరిత్ర వైసీపీకి ఉందని ధ్వజమెత్తారు. బోటు ప్రమాదంపై దర్యాప్తులో త్వరలోనే వాస్తవాలు బయటకు వస్తాయని అన్నారు.

కాగా, %ూూ-×ఎ-వీ-ూదీ-0017,ూూ-×ఎ-వీ-ూదీ-0022,ూూ-×ఎ-వీ-ూదీ%-0023 నెంబర్లు గల బోట్లు..ఇటీవల ప్రకాశం బ్యారేజీని ఢీకొట్టాయి. ఈ ఘటనలో బ్యారేజీలోని 67, 69, 70 గేట్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. దీంతో ఆ గేట్లకు కౌంటర్ వెయిట్లు ఏర్పాటు చేస్తున్నారు. అయితే, బోట్లు తమవేనని ఎవరూ రాకపోవడంతో అధికారులకు అనుమానాలను కలిగాయి. ప్రాథమిక విచారణలో భాగంగా వైసీపీ ఎమ్మెల్సీ తలశిల రఘురాం, బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేశ్ అనుచరుల బోట్లుగా తేలింది. ఇసుక అక్రమ తవ్వకాలకు నందిగం సురేశ్ అనుచరులు ఉషాద్రి, రామ్మోహన్‌కు చెందిన బోట్లనే వినియోగించారని నిర్ధారించారు. దీంతో విజయవాడ వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ బోట్లు వైసీపీ నేతలు, కార్యకర్తలవని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తును ముమ్మరం చేశారు.

## అవినీతి అధికారులపై 'హైడ్రా' కేసులు..

### ముందస్తు బెయిల్‌కు పిటిషన్లు

హైదరాబాద్ **(అఖండ భూమి)**

ఎఫ్టీఎల్ పరిధిలో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై 'హైడ్రా' ఫుల్ ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలోనే ఆ నిర్మాణాలకు నిబంధనలకు విరుద్ధంగా అనుమతులిచ్చిన ప్రభుత్వ అధికారులను కమిషనర్ రంగనాథ్ గుర్తించారు. ఈ మేరకు ఆయన పలువురు ప్రభుత్వ అధికారులపై ఇటీవలే సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగానికి ఆయన ఫిర్యాదు చేశారు. కమిషనర్ రంగానాథ్ ఫిర్యాదు మేరకు చందానగర్, బాచుపల్లి పరిధిలోని పలువురు ప్రభుత్వ ఉద్యోగులపై సైబరాబాద్ పోలీసులు కేసులు నమోదు చేసి చర్యలకు ఉపక్రమించారు. అయితే, తాజాగా కేసుల నమోదుతో ముందస్తు బెయిల్ కోసం ప్రభుత్వ అధికారులు పిటిషన్లు దాఖలు చేశారు. అందులో బాచుపల్లి ఎమ్మార్వో పూల్‌సింగ్, ల్యాండ్, రికార్డ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు, హెచ్ఎండీఏ అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ సుధీర్ కుమార్ ఉన్నారు. అయితే, వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ బెయిల్ ఇవ్వకూడదంటూ ఈవోడబ్ల్యూ పోలీసులు కోర్టుకు నివేదించారు

## కొల్లేరు వరదలో చిక్కుకున్న ఎమ్మెల్యే కామినేని వాహనం

### తృటిలో తప్పిన పెను ప్రమాదం

వెంటనే అప్రమత్తమైన కూటమి నాయకులు కామినేని కిందకు దింపి సురక్షిత ప్రాంతానికి తరలించారు. ఈ ఘటన కైకలూరు మండలంపందిరిపల్లిగూడెం వద్ద జరిగింది. బుడమేరు ప్రవాహం కొల్లేరులో ఉధృతిగా కలుస్తోంది. దీంతో గుడివాడ, కైకలూరు, కలిదిండి ప్రాంతాల్లో రోడ్లపై వరద నీరు భారీగా చేరింది. అంతేకాదు చేపలు, రొయ్యల చెరువులు నీట మునిగాయి.

అయితే వీటిని మూడు రోజులుగా కూటమి ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావు పరిశీలిస్తున్నారు. ప్రజలకు భరోసా ఇస్తున్నారు. ఆర్థికంగా సాయం అందిస్తున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే కామినేని పందిరిపల్లిగూడేనికి వెళ్తున్నారు. అయితే రోడ్డుపై ప్రవహిస్తున్న కొల్లేరు వరదలో ఆయన వాహనం చిక్కుకుంది. వాహనం బురదలో కూరుకుపోవడంతో కామినేని శ్రీనివాసరావును భద్రతా సిబ్బంది తాళ్ల సాయంతో బయటకు తీసుకు వెళ్లారు. దీంతో ఆయనకు పెను ప్రమాదం తప్పడంతో కూటమి నాయకులు ఊపిరి పీల్చుకున్నారు

### వరద ప్రవాహం తగ్గే వరకు జిల్లాలోనే

## అవసరమయిన సహాయాన్ని అందిస్తా- పవన్ కళ్యాణ్

ప్రయాణించిన డిప్యూటీ సీఎం.. బాధితులను కలిసి మాట్లాడారు. వరద ప్రవాహం తగ్గే వరకు తాను జిల్లాలోనే ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తానని, వరద బాధితులకు అవసరమయిన సహాయాన్ని అందిస్తానని పవన్ కళ్యాణ్ అన్నారు. జిల్లా అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించి, బాధితులకు తక్షణ సహాయం అందించాలని సూచించారు. ముఖ్యంగా ఏలేరుకు దిగువన గల సుద్దగడ్డవాగుకు వరద పోటెత్తడంతో స్థానిక కాలనీలు అన్నీ నీటిలో మునిగిపోయాయి. అలాగే ఏలేరు ప్రాజెక్టుకు ఎగువ నుండి భారీగా వరద వచ్చి చేరుతుండటంతో కిర్లంపూడి, పిఠాపురం, జగ్గంపేట ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.

## హైదరాబాద్‌లో చేనేత ఇన్‌స్టిట్యూట్ ప్రారంభం..

### విద్యార్థులకు సీఎం స్కాలర్‌షిప్‌ల పంపిణి

హైదరాబాద్ **(అఖండ భూమి)**



తెలంగాణ చేనేత భవిష్యత్తును శక్తివంతం చేసే దిశగా 'ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ'ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు.

హైదరాబాద్- నాంపల్లి లలిత కళాతోరణంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ(ఐఐహెచ్‌టీ)ని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా 'చేనేత అభయహస్తం' పథకాన్ని సీఎం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో 'నేతన్నకు చేయూత' పథకం కింద 36,133 మంది లబ్ధిదారులకు రూ.290 కోట్ల నిధులు సీఎం విడుదల చేశారు. అదేవిధంగా ఐఐహెచ్‌టీ విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సీఎస్ శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు. కాగా, చేనేత రంగంలోని కొత్త పద్ధతుల్లో శిక్షణ ఇచ్చేందుకు తెలంగాణలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ(ఐఐహెచ్‌టీ)ని ఏర్పాటు చేశారు. ఐఐహెచ్‌టీ విద్యార్థులకు నెలకు రూ. 2,500 ప్రోత్సాహకం ఇవ్వనున్నారు

## ప్రమాదకరంగా అప్పన్నపాలెం బ్రిడ్జి..

## ఆరు గ్రామాలకు రాకపోకలు బంద్



కాకినాడ జిల్లా ఏలేశ్వరం **(అఖండ భూమి)**

ఎగువ నుంచి వస్తున్న వరదతో కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం అప్పన్నపాలెం బ్రిడ్జిపై నుంచి వరద ప్రవాహం ప్రవహిస్తోంది. ఈ ఉధృతి మరింత పెరిగితే బ్రిడ్జి పూర్తి అవకాశం ఉంది. దీంతో అప్రమత్తమైన అధికారులు.. ఈ రూట్‌లో వాహనరాకపోకలు నిలిపివేశారు. మొత్తం 6 గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. దీంతో ఏలేశ్వరం వైపు వెళ్లే వాహనాలను దారి మళ్లించారు. వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉండటంతో బ్రిడ్జి వద్ద పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. రెండు వైపులా రాకపోకలు నిలిపివేశారు. అయితే రెండేళ్లుగా ఈ బ్రిడ్జి కుంగిపోయింది. అయినా ప్రయాణాలు కొనసాగుతున్నాయి. ఈ బ్రిడ్జిపై రాకపోకలు నిలిపివేయడంతో చుట్టు తిరిగి దాదాపు 30 కిలో మీటర్లు ప్రయాణం చేసి ఏళేశ్వరం చేరుకోవాల్సి వస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొత్త బ్రిడ్జి నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. మరోవైపు రాజుపాలెం వద్ద ఏలేరు కాలువ ఒక్కసారిగా ఉధృతి పెరిగింది. దీంతో కాలువకు గండి పడింది. దీంతో ఏలేరు రిజర్వాయర్ పరివాహక ప్రాంతానికి వరద నీరు చేరే అవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాసాలకు తరలిస్తున్నారు.

# నడింపాలెంలో వినాయకుడి లడ్డు వేలం

## 8 వేలకు దక్కించుకున్న లైన్మెన్" గాం శ్రీను"

కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**



వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మండలంలో నడింపాలెం గ్రామంలో వినాయకుని వద్ద ఏర్పాటు చేసిన లడ్డు వేలం పాటలో అదే గ్రామానికి చెందిన గాం శ్రీను (విద్యుత్తు లైన్మెన్) ఎనిమిది వేలకు దక్కించుకున్నారని కమిటీ నిర్వాహకులు తెలియజేశారు. ఈ వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మూడు రోజులు పాటు పూజలు నిర్వహించి వినాయకుడిని నిమగ్నం చేసే సమయంలో వేలం పాట నిర్వహించడం జరిగిందని అన్నారు ప్రతి ఆట ఇదే మాదిరిగా వినాయకుని లడ్డు వేలంపాట నిర్వహిస్తూ ఉంటామని కమిటీ నిర్వాహకులు తెలియజేశారు వినాయకుని లడ్డు దక్కించుకున్న వారికి స్వామివారి కరుణాకటాక్షాలు లభించి ఆ కుటుంబం సుభిక్షంగా కలిగి ఉంటారని భక్తులు నమ్మకం. అనంతరం వినాయకుని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో నిమజ్జ కార్యక్రమం నిర్వహించామని నిర్వాహకులు తెలియజేశారు

# సాహసించి కాలువల్లోకి ఎవరు దిగవద్దు

## ఇంచార్జ్ తాసిల్దార్ సీతారాం

కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**



తుఫాను కారణంగా గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో వివిధ ప్రాంతాల్లో కొండ వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని ప్రజలు ఎవరు సాహసించి వాగుల్లో దిగవద్దని ఇంచార్జ్ తాసిల్దార్ సీతారాం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొయ్యూరు మండల కేంద్రానికి వెళ్లే రహదారిలో కాకరపాడు ఐటిడిఏ కాలనీల సమీపంలో కాలువలు వద్ద నిషేధాజ్ఞలతో కూడిన తాడును అడ్డంగా కట్టించడం జరిగిందన్నారు. అలాగే ప్రజలందరూ కూడా వాగులు వద్దకు వెళ్ళవద్దని అదేవిధంగా రైతాంగం కూడా అన్ని జాగ్రత్తలు తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు ఈ కార్యక్రమంలో వీఆర్వో మరియమ్మ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# గాన్ కొండ రోడ్లో విరిగిపడిన వృక్షం

## రాకపోకలకు ఇబ్బందులు



కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**

తుఫాను కారణంగా బలమైన గాలులు వేయడం భారీ వర్షాలు కురవడం నేపథ్యంలో మండలంలో బట్ట పనుకుల పంచాయతీ గాం కొండ వెళ్లే రహదారిలో భారీ వృక్షం కూలిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గాం కొండకు వెళ్లేందుకు ప్రధాన మార్గం కావడంతో ప్రయాణికులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు వెతకాలకు గ్రామస్తులే స్వయంగా చెట్టుని తొలగించడంతో రాకపోకలు కొనసాగించారు

# నిండు ప్రాణాన్ని కాపాడిన రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్.



ఆలమూరు**(అఖండ భూమి)**

ఆలమూరు మండలం జొన్నాడ గౌతమి బ్రిడ్జి పై నుండి గోదావరి నదిలో దూకి ఆత్మహత్యాయత్నం చేసుకోబోయిన ఓ వ్యక్తి నిండు ప్రాణాలను రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్ కాపాడగలిగారు. విధి నిర్వహణలో భాగంగా జొన్నాడ నుండి రావులపాలెం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో వెళుతున్న రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్ కడియం మండలం పొట్టిలంకకు చెందిన పెద్దిరెడ్డి మణికుమార్ అనే యువకుడు గౌతమి బ్రిడ్జ్ పై నుండి గోదావరిలోకి దూకేందుకు ప్రయత్నించగా అది గమనించిన ఆయన అప్రమత్తమై హైవే మొబైల్ సహాయంతో అతనిని రక్షించి విచారించగా తనది కడియం మండలం పొట్టిలంక అని తెలిపారు. అతనికి ప్రస్తుతం మానసిక స్థితి సరిగా లేకపోవడంతో అతని అన్నయ్యకు సమాచారం అందించడంతో ఆలమూరు పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఆదిమూలం దుర్గా ప్రసాద్ కు అప్పగించినట్లు ఆలమూరు పోలీసులు తెలిపారు. తన తమ్ముడు నిండు ప్రాణాలను కాపాడిన సిఐ విద్యాసాగర్ కు దుర్గాప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

# బొడ్డేరు గెడ్డను పరిశీలించిన గ్రామ సర్పంచ్ లోచల సుజాత

గొలుగొండ అనకాపల్లి జిల్లా **(అఖండ భూమి)**



అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం ఏ ఎల్ పురం మేజర్ పంచాయతీలో తుఫాను కారణంగా రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పొంగిపొర్లుతున్న బొడ్డేరు గెడ్డను గ్రామ సర్పంచ్. లోచల సుజాత పంచాయితీ కార్యదర్శి వై.శ్రీనివాసరావు, విలేజ్ రెవెన్యూ అధికారి సాంబమూర్తితో కలిసి వరద తీవ్రతను పరిశీలించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతూ తగు సూచనలు చేశారు అలాగే పోలీసు వారి సహకారంతో వినాయకుని నిమజ్జానికి ఇబ్బంది కలగకుండా లైట్స్ ని ఏర్పాటు చేసి గ్రామ ప్రజలు వినాయకుని నిమజ్జ సమయములోనూ తగు జాగ్రత్తలు పాటించాలని ఆమె కోరారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు స్తంభించిపోయిన జనజీవనం

## నిత్యవసర సరుకులు, మందులకు ఇబ్బందులు పడుతున్న ప్రజలు

కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**



తుఫాను ప్రభావంతో ఎడతెరిపిలేని విధంగా కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో మన్యం ప్రాంతంలో వాగులు, వంకలు పొంగి ప్రవహించడంతో జనజీవనం ఎక్కడకక్కడ స్తంభించిపోయింది. మండల కేంద్రానికి ప్రధాన రహదారి అయినా ఐ టి డి కాలనీ కాకరపాడు సమీపంలో ఉన్న వాగులు ఉదృతంగా ప్రవహించడంతో వాహనదారుడు ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. మండల కేంద్రానికి వెళ్లేందుకు ఎటువంటి అవకాశం లేకపోవడంతో బిక్కుబిక్కుమంటూ రోడ్డు మీదే కాలక్షేపం చేస్తున్నారు దీంతో ఎవరైనా వాగులు దాటి అవతలికి వెళ్లే ప్రయత్నాలు చేస్తారని ఉద్దేశంతో రెవెన్యూ అధికారులు రోడ్లను బ్లాక్ చేశారు అదేవిధంగా మండలానికి సుదూర ప్రాంతంలో ఉన్న యూ.చీడిపాలెం పంచాయతీ పరిధిలో గల నీలవరం గంగవరం తీగల మెట్ట పాలసముద్రం గ్రామాల ప్రజలు కు నిత్యవసర సరుకులు తెచ్చుకునేందుకు మార్గమధ్యంలో ఉన్న వాగు ఉదృతంగా ప్రవహించడంతో అనేక ఇబ్బందులు గురవుతున్నామని ఆయా గ్రామస్తులు తెలిపారు ఆ గ్రామాలకు చుట్టూ వాగులు ఉండడంతో అవన్నీ ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయన్నారు అదేవిధంగా కృష్ణ దేవి పేట నుండి చింతపల్లి వెళ్లే రహదారిలో రామరాజుపాలెం పి మాకవరం గ్రామాల్లో జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా కాలువలపై వంతులను నిర్మిస్తున్నారు. వాహనాలు ప్రజలు వెళ్లేందుకు వీరుగా తాత్కాలిక వంతెనలు ఏర్పాటు చేశారు రోజులు నుండి కురుస్తున్న వర్షాల ప్రభావంతో తాత్కాలిక వంతెనలు కొట్టుకుపోవడంతో ఆ ప్రాంత ప్రజలు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. కనీసం చింతపల్లి నుండి నర్సీపట్నం మీదుగా వెళ్లాలన్న ఆ ప్రాంతంలో కూడా రోడ్లను కురుస్తున్న వర్షాలకు బ్లాక్ చేయడంతో ఎక్కడ జనజీవనం అక్కడే స్తంభించిపోయింది. మరికొందరు రామరాజుపాలెం వద్ద నిర్మిస్తున్న నూతన వంతెన కు నిచ్చెన వేసుకుని అవతల వైపు ఉన్న పి.మాకవరం కత్తిరాలలోది గ్రామాలకు ప్రాణాలకు తెగించి వెళ్తున్నారు దీని అంతటికీ కారణం జాతీయ రహదారి నిర్మాణం చేపట్టే గుత్తేదారుల కారణమని పలువురు ఆరోపిస్తున్నారు. ఏళ్ల తరబడి నిర్మాణాలు చేపట్టడంతోనే తమకు ఈ పరిస్థితులు దాపరించాయని త్వరత గతిన నిర్మాణం పూర్తిచేసే విధంగా అధికారులు చర్య తీసుకోవాలని వారు పేర్కొన్నారు గతంలో కురిసిన వర్షాల వల్ల కూడా ఇదే విధంగా తాత్కాలిక వంతెనలు కొట్టుకుపోయి నాలుగైదు రోజులు బాహ్య ప్రపంచానికి ఎటువంటి సంబంధం లేకుండా ఉన్నామని ఆయా గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు అలాగే శరభన్నపాలెం గ్రామానికి చెందిన ఈ తాత్కాలికవంతున కొట్టుకుపోవడంతో కాలువలో పడి మృతి చెందిన సంఘటన కూడా చోటుచేసుకుంది అదేవిధంగా చిట్టెంపాడు వెళ్లే రహదారి లో కూడా వాగులు పొంగి ప్రవహించడంతో ఆ ప్రాంతాల వైపు ఎవరు ప్రయాణం చేయకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# కోతకు గురవుతున్న నడింపాలెం వంతెన

## బెంబేలెత్తుతున్న వాహనదారులు

కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**









మండలంలో నడింపాలెం గ్రామ సమీపంలో ఉన్న వంతెన తుఫాను కారణంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు కోతకు గురవుతున్న అధికారులు కనీస చర్యలు చేపట్టలేదని పలువురు బహిరంగంగానే విమర్శలు వినిపిస్తున్నారు. నిత్యం ఈ రహదారిలో వందలాది వాహనాలు ప్రయాణాలు సాగిస్తూ ఉంటాయి. రాత్రి సమయంలో అయితే వంతెన సమీపము నుండి వాహనాలు వెళ్లినట్లయితే భారీ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పలువురు అంటున్నారు అంతేకాకుండా మితిమీరిన వేగంతో యువకులు ద్విచక్ర వాహనదారులు వస్తుంటారని కోతకు గురైన ప్రాంతాన్ని చూడకుండా వాహనాలు నడిపినట్లు అయితే వాహనంతో పాటు ఆ వ్యక్తిలు కూడా ప్రమాద బారిన పడే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ఇదేవిధంగా మరికొన్ని రోజులు ఉన్నట్లయితే పూర్తిగా కోతకు గురై వాహనాలు కూడా తిరిగేందుకు అవకాశం లేకుండా అవుతుందని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కోతకు గురవుతున్న ప్రాంతాన్ని కప్పివేంచాలని పలువురు కోరుతున్నారు లేకుంటే ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే అవకాశాలు కూడా ఉన్నాయని పలువురు అంటున్నారు.

# ప్రభుత్వ వైఫల్యంతోనే వంతెనలు నిర్మాణాలు పై నిర్లక్ష్యం

## నేను సైతం ఫౌండర్ కుసిరెడ్డి శివప్రసాద్

కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**





రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం నిర్లక్ష్యం కారణంగానే రామరాజుపాలెం పి మాకవరం వంతెనలు వల్ల ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నేను సైతం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు కుసిరెడ్డి శివప్రసాద్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్న నేటికీ ఈ వంతెన లు నిర్మాణాలపై దృష్టి సాధించలేకపోయింది అన్నారు వర్షాలు నేపథ్యంలో ఉదృతంగా ప్రవహిస్తున్న కాలుగుల వద్ద కనీసం బందోబస్తు చర్యలుకూడా ఏర్పాటు చేయలేదని ఆయన విమర్శించారు సహాయ చర్యల కోసం ఎవరిని ఏర్పాటు చేయకపోవడంతో అవతల వైపు గ్రామాల ప్రజలు గర్భిణీలు బాలింతలు హాస్పటల్లో చూపించుకునే రోగులు టెస్టులు చేయించుకునే రోగులు బయట ప్రాంతాలకు రావాల్సి ఉన్న ఇబ్బందులు తప్పడం లేదన్నారు ముఖ్యంగా కృష్ణ దేవి పేటలో జరిగే వారపు సంతకు సమీప ప్రాంతాల ప్రజలందరూ నిత్యవసర సరుకులు తీసుకునేందుకు వస్తుంటారని అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు గర్భిణీలను ఇతర రోగులను తీసుకువస్తుంటారని అలాంటివారు కి ఎలాంటి సహాయ చర్యలు ఏర్పాటు చేయకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు ఇదే విధంగా గతంలో కురిసిన వర్షాలు నేపథ్యంలో ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతోనే మాజీ ఎంపీ గొడ్డేటి మాధవి స్వగ్రామం శరభన్నపాలెం చెందిన ఒక యువకుడు కాలువలో కొట్టుకుపోయి మరణించడం జరిగిందన్నారు అయినా ప్రభుత్వము ఎటువంటి చర్యలు చేపట్టలేదు అన్నారు కనీసం కాంట్రాక్టర్ కూడా వీటి గురించి పట్టించుకోకుండా ఎటువంటి ఏర్పాట్లు చేయకుండా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు ఈ వంతెనలను నిర్మించేటప్పుడు గతంలో ఉండే వంతెనలు యధా విధిగా ఉంచి నూతన వంతెనలు నిర్మించినట్లయితే ప్రజలకు రాకపోకలు సాగించేందుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేవని వారు అన్నారు ఇప్పటికైనా ప్రతిష్టచర్యలు చేపట్టకపోయినట్టయితే అనేకమంది ప్రాణాలు బలి తీసుకునే అవకాశం లేకపోలేదని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో నడింపాలెం వార్డ్ మెంబర్ నడిగట్ల శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు

# గుండు బోయిన బ్రదర్స్ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు

పిట్టలవానిపాలెం **(అఖండ భూమి)**



బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలం కొత్తపాలెం గ్రామంలోనీ గుండుబోయిన బ్రదర్స్ ఆధ్వర్యంలో వినాయక చవితి మొదటి సంవత్సర పండగ వేడుకలు ఘనంగా నిర్వహించారు గ్రామంలోని గుండుబోయిన వీధి నందు గుండుబోయిన బ్రదర్స్ ఆధ్వర్యంలో బొజ్జ వినాయక ఊరేగింపు మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు గ్రామం లో ఉన్న ప్రజలందరూ స్వామివారి పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం గుండుబోయిన బ్రదర్స్ ఆధ్వర్యంలో భక్తులకు గ్రామంలో ఉన్న ప్రజలకు ఘనంగా అన్నసంతర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో (జ్యోతి విలేఖరి) గుండు బోయిన మణికంఠ రెడ్డి, గుండు బోయిన నాగిరెడ్డి(ఆర్మీ)గుండు బోయిన చిన్నస్వామి రెడ్డి, గుండు బోయిన పెద్ద స్వామి రెడ్డి గుండు బోయిన శ్రీనివాస్ రెడ్డి గుండు బోయిన రాఘవరెడ్డి గుండు బోయిన చింపిరి రెడ్డి గుండు బోయిన శ్రీనివాస్ రెడ్డి గుండు బోయిన అంజిరెడ్డి గుండు బోయిన వీరారెడ్డి గుండు బోయిన మణికంఠ రెడ్డి గుండు బోయిన సాయికుమార్ రెడ్డి గుండు బోయిన మురళి నాగేందర్ రెడ్డి గుండు బోయిన కృష్ణారెడ్డి గుండు బోయిన మణికంఠ రెడ్డి గుండు బోయిన బాల నాగాంజనేయులు రెడ్డి గుండు బోయిన అంజిరెడ్డి గుండు బోయిన కోటిరెడ్డి(ఆర్మీ) గుండు బోయిన చంద్రశేఖర్ రెడ్డి గుండు బోయిన శంకర్ రెడ్డి గుండు బోయిన రాజశేఖర్ రెడ్డి శీలం శివ శంకర్ రెడ్డి దోమ మణికంతేశ్వర్ రెడ్డి గుండు బోయిన కాశి రెడ్డి గుండు బోయిన హేమంత్ రెడ్డి గుండుబోయిన కోటిరెడ్డి గుండు బోయిన శ్రీకాంత్ రెడ్డి, దోమ కృష్ణారెడ్డి దోమ కిషోర్ రెడ్డి గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చందోలు లో పౌష్టికాహార మాసోత్సవాలు - హెల్త్ చెకప్

పిట్టలవానిపాలెం **(అఖండ భూమి)**





పిట్టలవానిపాలెం మండలంలోని చందోలు గ్రామం పంచాయతీ పరిధిలోని పెద్ద హరిజనవాడ పౌష్టికాహార మాసోత్సవాలు కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ అరుణ కుమారి బాలింతలు గర్భవంతులు ఇంటింటికి వెళ్లి హెల్త్ చెకప్ నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవటం వలన ఆరోగ్యం పదిలంగా ఉండటంతో పాటు వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందన్నారు ఏడాది లోపు పిల్లలకు పౌష్టికాహారలోపం ఆకుకూరలు పాలు మాంసం ఏ సి విటమిన్లు ఉన్న ఆహారం ఇవ్వాలన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి చిన్నారులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# గాదె మధుసూదన రెడ్డి గణేష్ ఉత్సవాలకు నగదు అందుచేత



పిట్టల వాని పాలెం **(అఖండ భూమి)**

బాపట్ల నియోజకవర్గ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె మధుసూదన రెడ్డి పిట్టలవానిపాలెం మండల కేంద్రము లోని కొత్తపేటలో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాలకు కొంత నగదును అందజేయగా పిట్టల వాని పాలెం మండలం గాదె యువసేన నాయకులు దేగల రవి రెడ్డి ఆ నగదును గ్రామ యూత్ సభ్యులకు అందజేశారు

# నేడు డౌనురులో భారీ అన్న సమరాధన కార్యక్రమం

## ఆలయ యూత్ కమిటీ



కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**

కొయ్యూరు మండలం డౌనరు గ్రామంలో ప్రతిష్టించిన ఆదిదేముడు సిద్ధి వినాయక మందిని వద్ద భారీ ఎత్తున అన్న కార్యక్రమం మంగళవారం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆలయ యూత్ కమిటీ సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అన్నసమరాధన కార్యక్రమానికి సమీప ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి అన్నసమరాధనా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ అన్న సమారాధన కార్యక్రమం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం వరకు కొనసాగుతుందని కావున భక్తులందరూ స్వామివారి ప్రసాదం స్వీకరించేందుకు తరలిరావాలన్నారు

# చిన్న కండ్లేరు చెరువుకు మర్మత్తులు ఎప్పుడు?

పుల్లలచెరువు **(అఖండ భూమి)**



పుల్లలచెరువు మండలకేంద్రం సమీపంలో ఉన్న చిన్న కండేరు ప్రస్తావన పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ పరిధిలో గుర్తింపు పొందిన 5కాలువ చిన్న కండ్లేరుకు గత ప్రభుత్వంలో నిధులు అంచనా వేసిన పనులకు నోచుకోలేదు. అలాంటి గుర్తింపు పొందిన కండ్లేరు చెరువు ఇటీవల కురిసిన వర్షాలకు దాదాపు 25అడుగుల మేర నీరు చేరింది అని సి. పి. ఐ మండలకార్యదర్శి జి. వి. గుర్నాధం అన్నారు చెరువు కట్ట మరియు ముళ్లకంపతో నిండిపోయింది. తూము ద్వారా నీళ్లు లీకు అవుతున్నప్పటికి ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ సబ్ కలెక్టర్ ఇరిగేషన్ చెరువును పరిశీలించాలి తప్ప అధికారులు పట్టించుకోపోవడంలో రైతులు ఆందోళన చెందుతున్నారని సి. పి. ఐ. మండలకార్యదర్శి జి. వి. గుర్నాధం అన్నారు ఎప్పటికైనా సంబంధిత అధికారులు చొరవచేసుకొని మర్మతులు చేపట్టాలని చెరువుపై ఆధారపడి పండిస్తున్న రైతులను ఆడుకోవాలని అయన కోరారు.

# ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దు

## వాగుల ఉధృతిని పరిశీలించిన జిసిసి మాజీ చైర్మన్ ప్రసాద్

కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**



ఉదృతంగా ప్రవహిస్తున్న కొండవాగుల్లో దిగి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ పిలుపునిచ్చారు. అల్పపీడన ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండల వ్యాప్తంగా పలు కొండవాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. సోమవారం ఉదయం కాకరపాడు సింగవరం సమీప కొండవాగులు ప్రధాన రహదారిపై నుండి పొంగి ప్రవహిస్తుండటంతో మండల కేంద్రానికి రాకపోకలు స్తంభించిన విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి, జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ బిజెపి నేత మేడిపోయిన చక్రరావు తో కలిసి సింగవరం సమీప కొండవాగును పరిశీలించారు. భారీ వర్షాల కారణంగా ఏజెన్సీలోని గడ్డలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని ప్రజలు రైతాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా పంటల నష్టం, ఆస్తి నష్టాలు సంభవిస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆదుకునే విధంగా తన వంతు కృషి చేస్తానన్నారు.

# గర్భిణీలకు అన్నదానం చేసిన జనసేన నేత గొర్లి నాగేశ్వరరావు.....

శంఖవరం **(అఖండ భూమి)**



మండల కేంద్రం శంఖవరంలో గల ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ (పిఎమ్ఎస్ఎమ్ఏ) కార్యక్రమంలో పరీక్షలకు హాజరైన గర్భిణీ స్త్రీలకు కొంతంగి కొత్తూరు గ్రామానికి చెందిన జనసేన నేత గొర్లి నాగేశ్వరరావు అన్నదానం సోమవారం నిర్వహించారు. స్థానిక పిహెచ్సీలో ప్రతీ నెల 9వ తేదిన జరిగే పిఎమ్ఎస్ఎమ్ఏ కార్యక్రమంలో మండల వైద్యాధికారి ఆర్వీవి సత్యనారాయణ, వైద్యులు ఎస్ శ్రీరామ్ రాజీవ్ కుమార్ గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో ఆరుగురు గర్భిణీ స్త్రీలను హై రిస్క్ ప్రెగ్నెన్సీ కేసులుగా గుర్తించారు. వారికి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించారు. అనంతరం జనసేన నేత గొర్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గర్భిణీలకు అన్నదానం గావించారు. కార్యక్రమంలో గుణపర్తి అపురూప్, బత్తిన తాతాజీ, బూర్తి దుర్గాప్రసాద్, గొల్తి జాన్ తదితరులు పాల్గొన్నారు.

# మూడో రోజుకు చేరుకున్న వినాయక ఉత్సవ వేడుకలు..



(అనకాపల్లి జిల్లా) నర్సీపట్నం, **(అఖండ భూమి)**

నర్సీపట్నంలో అతి వైభవంగా జరుపుతున్న స్థానికంగా జాలారి వీధిలో జరుపుకుంటున్న వినాయక వేడుకలు మూడో రోజుగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా కార్యక్రమంలో ప్రతిరోజు పూజా కార్యక్రమాలతో పాటు కాలనీలో గల ఇళ్ల ల వరకుప్రసాదం ప్రతిరోజు పంపిణీ చేసే కార్యక్రమం చేస్తున్నామని తెలియపరిచారు. ఈ సందర్భంగా ఉత్సవ వేడుకలను అతి ఘనంగా జరిపిస్తున్నామని కమిటీ వారు తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ యువకులు ప్రసాదు, స్వామి, చిన్నారి, చిన్ని, తలుపులు, ఇంకా పలువురు కమిటీ కుర్రాళ్ళు, మహిళలు కాలనీవాసులు పాల్గొన్నారు అని తెలియజేశారు.

# డాక్టర్ షేక్ ఇస్మాయిల్ కు బంగారు నంది అవార్డు





యర్రగొండపాలెం **(అఖండ భూమి)**

యర్రగొండపాలెం ముస్లీం యూత్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ షేక్ ఇస్మాయిల్ చేసిన సామాజిక సేవలకు బంగారు నంది అవార్డు లభించింది. తెలంగాణ రాష్ట్రంలో వల్లూరి ఫౌండేషన్ వారు నిర్వహించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 136వ జయంతి వేడుకలలో ముఖ్య అతిథి అలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

# టీడీపీ హయాంలోనే ప్రతి పేదవాడికి సొంతంగా ఇల్లు : సర్పంచ్ అనూష రమేష్

యర్రగొండపాలెం **(అఖండ భూమి)**



త్రిపురాంతకం మండలం దూపాడు గ్రామంలో లిఎన్టీఆర్ హౌసింగ్ పథకం ప్రకారం ప్రతి పేదవాడికి సొంతంగా ఇల్లు ఉండాలనే ఉద్దేశంతో 2016సం? లో చంద్రబాబు స్థాపించిన పథకాలను గత వైసీపీ ప్రభుత్వం అర్థంతరంగా ఆపివేయడంతో పేదవాడి సొంత ఇంటి కల కలగానే మిగిలిపోయి0ది. దీంతో మళ్లీ మారిన ప్రభుత్వంతో చంద్రబాబు ఆదేశాల మేరకు మళ్లీ రీ–వెరిఫై చేసి పెండింగులో ఉన్న బకాయిలను విడుదల చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దూపాడు గ్రామ పంచాయత్ లోని దూపాడు, హసనాపురం మరియు దీవేపల్లి గ్రామాలలోని సగంలో నిలిచిన నిర్మాణాలను గుర్తించడం జరిగింది కార్యక్రమంలో టీడీపీ ఒంగోలు పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆళ్ళ నాసర్ రెడ్డి గ్రామ సర్పంచ్ ఎనిబెర అనూష రమేష్ , మండల హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావు సచివాలయం సెక్రెటర్ శ్రీనివాస రావు , ఇంజినీరింగ్ అసిస్టెంట్ లక్ష్మి గారు తదితరులు పాల్గొన్నారు.

# మహిళకు రక్తదానం అభినందనీయం



యర్రగొండపాలెం **(అఖండ భూమి)**

యర్రగొండపాలెం పట్టణంలోని రవీంద్ర ఉదయ్ సూపర్ స్పెషాలిటీ వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఒక గర్భిణీ మహిళకు ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం స్పందించింది. ఈ సంఘం ఉపాధ్యక్షుడు వేముల నరేష్ ఆధ్వర్యంలో సోమవారం యువజన సంఘం సభ్యుడు వంటోలు పవన్ కుమార్ రక్తదానం చేశారు. మహిళకు అందజేశారు. దీంతో వైద్యులు ఆ మహిళకు మెరుగైన చికిత్సలు అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైళ్ళు యువజన సంఘం ఉపాధ్యక్షుడు సుగ్రీవు శ్రీనివాసరావు, ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు కొత్త విషయ్ కుమార్, తుమ్మలపల్లి, శ్రీనివాసులు, భవవాసి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# మండలంలో వర్షాల ధాటికి పలు రహదారులు ధ్వంసం.

జి.మాడుగుల **(అఖండ భూమి)**

మండలంలోరెండు రోజులుగా ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పలు రహదారులు ధ్వంసం అయ్యాయి. మండలంలో మద్ధిగరువు ప్రాంతంలో సుబ్బులు గ్రామ బ్రిడ్జి ఆదివారం రాత్రి కురిసిన వర్షాలకు కొట్టుకు పోయింది.చాప గెడ్డ బ్రిడ్జి పైనుండి వరద నీరు ప్రవహిస్తుండటంతో రాక పోకలు ఆగిపోయాయి.సుబ్బులు బ్రిడ్జి కొట్టుకు పోవడంతో సుమారు 20 గ్రామాలకు ప్రయాణ సదుపాయం నిలిచి పోయింది.ఆయా గ్రామాల నుండి రాక పోకలు అంతరాయం కలిగింది.వర్షాల వల్ల జి.మాడుగుల ఆసుపత్రికి తీసుకు వెళ్ళలేక పాంగీ ఆమోష్ (6)అనే చిన్నారి మృతి చెందింది. గడుతురు పంచాయతీ గానుగురోలు గ్రామానికి చెందిన అమోష కు గత మూడు రోజుల నుండి ఆరోగ్యం బాగోలేదని, వర్షాల వల్ల ఆసుపత్రికి తీసుకు వెళ్ళ లేక పోయామని మృతిని తల్లిదండ్రులు తెలిపారు.కొక్కిరా పల్లి ఘాటి రోడ్డు లో బండరాళ్లు రహదారి పైన రావడంతో అటుగా వెళ్లే వాహనాలకు అంతరాయం ఏర్పడింది. సలిమరెంగి రహదారిలో కొండచరియలు విరిగికి పడి రాక పోక లకు అంతరాయం ఏర్పడింది. వంజరి రహదారి పై వరద నీరు ప్రవహిస్తుండటంతో తో తాత్కాలికంగా గ్రామస్తులు ఆ రహదారి వైపు ప్రయాణాలు చెయ్యకుండా మూసివేశారు. కొత్తపల్లి జల పాతం సైతం వరహాల వాళ్ళ ముసివేసినట్టు నిర్వాహకులు తెలిపారు.కోరా పల్లి






పంచాయతీ పశుపులంక గ్రామానికి చెందిన వెంకట రమణ కు చెందిన ఇల్లు, పెద్ద జాగీరు గ్రామానికి చెందిన వనగల రామారావు పెంకుటిల్లు గోడలు ధ్వంసం అయ్యింది. మగబురు గ్రామానికి చెందిన పాంగీ నీలమ్మ కు చెందిన రేకుల ఇళ్ళు కూలిపోయింది.

# వర్షాలు,వరదలు రాష్ట్రాన్ని అతలాకుతలం చేసాయి

ఎస్ రాయవరం **(అఖండ భూమి)**

మండలాల్లో గత పది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలు తో తీవ్ర ఇబ్బందులు గురవుతున్న ప్రజలు రాష్ట్ర హెూం మంత్రి మాట్లాడుతూ వంగలపూడి అనిత వర్షాలు,వరదలు రాష్ట్రాన్ని అతలాకుతలం చేసాయి. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సమర్థవంతంగా సేవలందించాము. అనకాపల్లి జిల్లాలో వర్షాలు,వరదలపై అధికారులతో సమావేశం నిర్వహించాం. అన్నారు తాండవ రిజ్వయర్ వద్ద లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరవాస కేంద్రాలకు తరలించాం.మని వరదలు రావడం దురదృష్టకరం మని ఇటువంటి పరిస్థితుల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండడం మా అదృష్టం అని ప్రజలు భావిస్తున్నారు. అధికారులు,కూటమి నాయకులు ప్రజలకు సేవ చేయడంలో ముందు ఉన్నారు. అనీ అన్నారు. గుడివాడ అమర్నాథ్ వైజాగ్ లో కూర్చొని మాట్లాడడం సబబు కాదని నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు అనీ ఎంతోమంది దాతలు సహాయం చేస్తున్నారు.కానీ జగన్ మోహన్ రెడ్డి ఇటువంటి సమయంలో కూడా బెంగుళూరు ఎందుకు వెళ్ళారు. రోడ్డు





మీదకి వచ్చి పులిహెూర,వాటర్ ప్యాకేట్ ఇవ్వని వారు కూడా మాట్లాడడం విడ్డూరంగా ఉంది ఆమె పేర్కొన్నారు ప్రకాశం బ్యారేజ్ బోట్లు విషయంలో కుట్రకోణం ఉంది. అనీ సమగ్ర విచారణ జరుగుతుంది.ఇప్పటికి ఇద్దరిని అరెస్ట్ చేశారు. చంద్రబాబు ని అక్రమంగా అరెస్ట్ చేసి నేటికి సంవత్సరం అయింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారు చంద్రబాబు బయటికి రావాలని కోరుకున్నారు. అనీ చంద్రబాబు జైలుకు వెళ్ళినప్పుడే-జగన్ పతనం మొదలైంది. ఆమె అన్నారు.

# తాండవ వంతన పరిశీలించిన రాష్ట్ర హెూం శాఖ మంత్రి....





పాయకరావుపేట **(అఖండ భూమి)**

నియోజవర్గంలో నాలుగు లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన వంగలపూడి అనిత మండలాలను పరిశీలించిన. ముందుగా పాండురంగ స్వామి ఆలయం సమీపంలో గల బ్రిడ్జిని పరిశీలించి తాండవ లోతట్టు ప్రాంతాలను పరిశీలించి. వరద ప్రభావిత ప్రాంతాల్లో గర్భిణీలు రోగుల్ని వృద్ధులను సమీప పీహెచ్ లకు తరలించాలని అధికారులు ఆదేశించారు. నక్కపల్లి ఎస్ రాయవరం. పాయకరావుపేట తాసిల్దార్ వారు కార్యాలయంలో అధికారులతో సమావేశ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణ , ఎస్పీ దీపిక, హాజరయ్యారు. మరియు విభాగాల అధికారులు జిల్లాలో వర్షాలు వరదలపై మంత్రి ఆరా తీశారు అనకాపల్లి కలెక్టరేట్ ఆఫీస్ నర్సీపట్నం ఆర్డిఓ ఆఫీస్ అనకాపల్లి తాసిల్దార్ కార్యాలయం కంట్రోల్ రూమ్ గా ఏర్పాటు చేసినట్టు ఆమె అన్నారు. హెల్ప్ లైన్ నిమిత్తం ఫోన్ నెంబర్లు నర్సీపట్నం ఆర్డీవో ఆఫీస్ ఫోన్ నెంబర్ 08924-222888 నక్కపల్లి తాసిల్దార్ ఆఫీస్ ఫోన్ నెంబర్ 7013156554 గల నెంబర్లు అధికారులు ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు

# మరిడిమాంబ
# లోకల్ ఆటో యూనియన్
# వినాయక ఉత్సవ వేడుకలు..






(అనకాపల్లి జిల్లా) నర్సీపట్నం, **(అఖండ భూమి)**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు ఒకవైపు.. అయినప్పటికీ ప్రతి చోట జరుపుకుంటున్న వినాయక ఉత్సవాలు సంబరాల జోరుగా కనిపిస్తున్నాయి. ఈ సందర్భంగా నర్సీపట్నం శ్రీ మరిడిమాంబ లోకల్ ఆటో యూనియన్ వారు జరుపుతున్న వినాయక ఉత్సవ వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా కమిటీ ఆధ్వర్యంలో మాట్లాడుతూ అత్యంత భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలతో ప్రతిరోజు ఉత్సవ వేడుకలను జరిపిస్తున్నాం అన్నట్లుగా తెలియపరిచారు ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఆటో డ్రైవర్లు మరియు తదితర సిబ్బంది పాల్గొన్నారు అని తెలిపారు.

# మూడో రోజుకు చేరుకున్న వినాయక ఉత్సవ వేడుకలు..



(అనకాపల్లి జిల్లా) నర్సీపట్నం **(అఖండ భూమి)**

నర్సీపట్నంలో అతి వైభవంగా జరుపుతున్న స్థానికంగా జాలారి వీధిలో జరుపుకుంటున్న వినాయక వేడుకలు మూడో రోజుగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా కార్యక్రమంలో ప్రతిరోజు పూజా కార్యక్రమాలతో పాటు కాలిన నోగల తెల్లవారుకు ప్రసాదం పంపిణీ తో పాటు ఉత్సవ వేడుకలను జరిపిస్తున్నామని కమిటీ వారు తెలియపరచడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమంలో కమిటీ యువకులు ప్రసాదు, స్వామి, చిన్నారి, చిన్ని, తలుపులు, ఇంకా పలువురు కమిటీ కుర్రాళ్ళు, మహిళలు కాలనీవాసులు పాల్గొన్నారు అని తెలియజేశారు.

# ఘనంగా జరిగిన డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు తనయుడు సుధీర్ బాబు పుట్టినరోజు వేడుక.

ఆలమూరు /రాజమండ్రి **(అఖండ భూమి)**

రాజమండ్రి ఏవి అప్పారావు రోడ్ లోని పార్టీ జోన్ ఫంక్షన్ హాల్లో ప్రముఖ పారిశ్రామికవేత్త, జాతీయ స్థాయి సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు తనయుడు సుధీర్ బాబు బర్త్ డే ఫంక్షన్ కుటుంబసభ్యులు,బంధు మిత్రుల సమక్షంలో గ్రాండ్ గా జరిగింది. సుధీర్ బాబు పెళ్ళి తరువాత జరిగిన ఈ మొదటి పుట్టినరోజు వేడుక తన భార్య ఆశా ఏర్పాటు చేసిన ఈ పుట్టినరోజు వేడుక సుధీర్ బాబు మర్చిపోలేని రీతిలో మధురానుభూతిని నెమరు వేసుకునేటంత గొప్పగా జరిగినది. ఈ సందర్భంగా తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు,అత్తమామాలకు తన భార్య ఆశాతో కలిసి పాదాభివందనం చేసి వారి ఆశీర్వదం పొందారు. కేక్ ని కట్ చేసిన అనంతరం పార్టీకి వచ్చిన వారందరు సుధీర్ బాబుకి బర్త్ డే విషెస్ తెలియజేసారు. చివరిలో సుధీర్ బాబు భార్య ఆశా ప్రేమతో భర్తకు ఇచ్చిన వివిధ రకాల గిఫ్ట్ ఐటెమ్స్ పార్టీకే ఐలెట్ అని చెప్పవచ్చు. పార్టీకి విచ్చేసిన వారందరికి పసందనై విందు భోజనాలు ఏర్పాటు చేసినారు. డాక్టర్ చల్లా అంటే ఎక్కడ ఉన్నా రాజే అనేలా దటీజ్ చల్లా ఫ్యామిలీ మార్క్ గా నిలబడ్డాది. ఈ బర్త్ డే పార్టీలో డాక్టర్ చల్లా వియ్యంకులు ప్రముఖ రియల్టర్ గౌతు సుబ్రహ్మణ్యం(నాగు) దంపతులు, వేదనిధి బ్యాంకు లిమిటెడ్,. ఛైర్మన్ గడుగోయల వివేకానంద స్వామి దంపతులు, డాక్టర్ చల్లా అల్లుళ్ళు మేనేజింగ్ డైరెక్టర్ మణి తేజ దంపతులు, అంజలి బ్రిక్స్, కన్స్ట్రక్షన్స్ అధినేత సంకు స్వరూప్ దంపతులు, ఆలమూరు పంచాయతీ ఉప సర్పంచ్ చల్లా సీతామాలక్ష్మి, అఖిల బ్యాంకర్స్ అధినేత చల్లా భూషణం, మాజీ ఉపసర్పంచ్, రమ్య బ్రిక్ ఇండస్ట్రీస్ అధినేత చల్లా నానాజీ దంపతులు, మాజీ ఎంపీటీసీ నామాల దుర్గాప్రసాద్(డిపిరావు) పంచాయతీ వార్డ్ మాజీ మెంబర్ నార్గాని సెంథిల్ కుమార్, ప్రముఖ క్లాస్ వన్ కాంట్రాక్టర్ సిరిగినీడి ఆదినారాయణ, గౌతు అశోక్, గౌతు సత్యనారాయణ, యాళ్ల సుబ్రహ్మణ్యం, కొండ్రెడ్డి శ్రీనివాస్, సూరపురెడ్డి సుబ్బారావు(జ్యోతి సుబ్బారావు), యర్రంశెట్టి ఏసుదాసు(అఖండ భూమి) తదితరులు పాల్గొన్నారు.




# జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

సమనస గురుకుల పాఠశాల ఆవరణలో

చక్కని పారిశుద్ధ్యం నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి.

సకాలంలో సిలబస్ పూర్తి చేసి ప్రతి విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సారించాలి..

జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

అమలాపురం **(అఖండ భూమి)**

సమనస బాలుర గురుకుల పాఠశాల ఆవరణలో చక్కని పారిశుద్ధ్యం నిర్వహించి విద్యా ర్థులు రోగాల బారిన పడకుం డా తగిన చర్యలు తీసుకోవాల ని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ కోరారు.అమలాపురం రూరల్ మండలం సమనస లోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షే మ బాలుర గురుకుల పాఠశాల ను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సోమవారం ఉదయం సందర్శించారు.పాఠశాలలోని విద్యార్థులు చదువుకునే తర గతి గదులు,నిద్రించే గదులు, మరుగుదొడ్లు,వంటశాల,త్రాగు నీటి ప్లాంట్లు తదితరాలను పాఠశాలఆవరణలోకలియతిరిగి పరిశీలించారు.పాఠశాలలో




ఎంతమంది విద్యార్థులు చదు వుతున్నారు.ఏ ఏ ప్రాంతాల నుంచి వచ్చి గురుకుల పాఠ శాలలో చదువుకుంటున్నారు. సమయానికి సిలబస్ పూర్తి చేస్తున్నారా.అని పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై టి ఎస్ రాజును వివరాలు అడిగి తెలు సుకున్నారు.తరగతి గదులలో ని డిజిటల్ క్లాస్ బోర్డ్ ను పరిశీ లించి విద్యార్థులను సిలబస్ ఎంతవరకు అయిందని ప్రశ్నిం చారు.గురుకుల పాఠశాలలో సీబీఎస్ఈ సిలబస్ అమలు చేస్తున్న నేపథ్యంలో పాఠాలు అర్థమవుతున్నాయా లేదా అని విద్యార్థులనుఆరాతీశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ.పాఠశాల ఆవరణలో చక్కని పారిశుద్ధ్యం నిర్వహిం చాలన్నారు.జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పాఠ శాల ఆవరణలో నీరు చేరి దోమలు పెరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థు లు రోగాల బారిన పడకుండా చూడాలన్నారు.మరుగుదొడ్లు, స్నానాలు గదులకు మరమ్మ త్తులు నిర్వహించాలన్నారు. వంట గదులను పరిశుభ్రంగా ఉంచుతూ ఆహారం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాల న్నారు.మంచినీటి ప్లాంట్లను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ కలుషితం కాని తాగునీటిని అందించాలన్నారు.సకాలంలో సిలబస్ పూర్తి చేసి ప్రతి విద్యా ర్థి పై ప్రత్యేకంగా దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ప్రిన్సిపల్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై టి ఎస్ రాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# 2012లో యానం రీజెన్సీ కర్మాగారం మూత పడడానికి-

## 3000 కుటుంబాలు రోడ్డున పడడానికి కారకుడవు నీవు కాదా మల్లాడి కృష్ణారావు,

### యానం శాసనసభ్యులు గొల్లపల్లిని విమర్శించే స్థాయి నీకు ఎక్కడుంది మల్లాడి.




యానాం(**అఖండ భూమి**)
2012 లో యానం రీజెన్సీ కర్మాగారం మూత పడడానికి కారకుడవు- 3000 కుటుంబాలు రోడ్డున పడడానికి కారకుడువు నీవు కాదా? మల్లాడి కృష్ణారావు,యానం శాసనసభ్యులు గొల్లపల్లిని విమర్శించే స్థాయి నీకు ఎక్కడుందని యానం నియోజకవర్గ ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. 2012లో పుదుచ్చేరి స్టేట్ ముఖ్యమంత్రి గా రంగస్వామి ఆపార్టీ మంత్రివర్గంలో మంత్రిగా పనిచేసిన మల్లాడి హయాంలోనే యానం రీజెన్సీ కర్మగారం మూతపడిందని మంత్రిగా మల్లాడి ఉండి రీజెన్సీ యాజమాన్యంతో- కార్మికుల సమస్యలకు సఖ్యత కుదర్చలేని మల్లాడియే కాదా..? రీజెన్సీ యాజమాన్యానికి కార్మికులకీ మధ్య చిచ్చు-పెట్టి ఒక దళిత కార్మిక నాయకుడు మరణానికి కారకుడవు నీవు కాదా.?అప్పటి యానం ప్రాంతీయ పరిపాలన అధికారిగా పనిచేసిన పి.జవహర్ ఐ.ఏ.ఎస్ రీజెన్సీ యాజమాన్యానికి- కార్మికులకు ఆ-అధికారి సఖ్యత-కుదిర్చితే ఓర్వలేని మల్లాడి ఆ-అధికారిని అండమాన్/ నికోబార్ దీవులకు బదిలీ చేయించిన ఘనత నీది కాదా.?ఈరోజు వరకూ యానాం వెనకబడడానికి కారకుడవు నీవు కాదా.? పోలీసులతో కార్మికులమీద కాల్పులు జరపడానికి సుమారు 15 మంది కార్మికులు ఆసుపత్రి పాలు అవ్వడానికి కారకుడవు నీవు కాదా? నీకు ఇష్టం లేని వారిని తొక్కేయడం నీకు అలవాటే కదా అంతేకాకుండా తప్పుడు కేసులు బనాయించిన ఘనత నీది కాదా? 2012లో అంత-విధ్వంసం జరుగుతుంటే ఆనందించిన ఘనత నీది కాదా.? రీజెన్సీ యాజమాన్యం కేవలం నీ-దగ్గరికి రాలేదని కక్ష తో రీజెన్సీ కర్మాగారం తెరిపించకుండా ఆటలాడుతున్న నువ్వు (మల్లాడి) కాదా అని యానం నియోజకవర్గ ప్రజలు వాపోతున్నారు. ఈరోజున మల్లాడి కృష్ణారావు ఏదో రీజెన్సీ యాజమాన్యం నా-దగ్గరికి వస్తే నేను పరిశ్రమ తెరిపిస్తానని సోషల్ మీడియాలో- పత్రికలలో చెప్పడం విడ్డూరంగా- హాస్యాస్పదంగా ఉందని యానం ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు.రీజెన్సీ పరిశ్రమ మూసి సుమారు 12 సంవత్సరాలు తర్వాత గుర్తుకొచ్చిందా నీకు మల్లాడి, ఏ-ఒక్కరోజు కూడా రీజెన్సీ పరిశ్రమ తెరిపిస్తానని నోరు మెదపని మాజీ మల్లాడి కృష్ణారావు నీవా ఇలా గొల్లపల్లి పై తప్పుడు ప్రచారం చేయడం ప్రస్తుత శాసనసభ్యులు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ రీజెన్సీ పరిశ్రమ తెరిపించడం కోసం పుదుచ్చేరి పెద్దలతో- ఢిల్లీ పెద్దలతో మాట్లాడి రీజెన్సీ పరిశ్రమ తెరిపించడం కోసం అహర్నిశలు కృషి చేస్తుంటే ఎమ్మెల్యే గొల్లపల్లి పై విమర్శలు చేయడం తగదని యానం నియోజవర్గ ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు.
మల్లాడి కృష్ణారావు సీఎం-రంగస్వామితో కలిసి రీజెన్సీ పరిశ్రమ ఆపడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శలు కూడా వినిపిస్తున్నాయని గత 25 ఏళ్ల నుండి యానం నియోజకవర్గ ప్రజలకు ఎక్స్ ఎమ్మెల్యే మల్లాడి ప్రజలకి సరైన త్రాగునీరు-విద్యా-వైద్యం-ఉపాధి కల్పించలేని ఘనత కూడా మల్లాడిదే-నని యానం నియోజకవర్గం ప్రజలకు మల్లాడి కృష్ణారావు చేసింది ఏమీ-లేదని యానాంని 50 సంవత్సరాలు వెనక్కి నెట్టిన ఘనత కూడా మల్లాడి-దేనని యానం నియోజవర్గంలో ప్రజలు గుసగుసలడుకుంటున్నారు.వచ్చే-ఎన్నికల కోసమే మల్లాడి ఇంత లేదని అంతలేదని చెప్తున్నారు తప్ప యానం ప్రజలు కోసం ఏనాడు-ఏమాత్రం-ఏమి చేసింది లేదని దానికి దీటుగా వచ్చే ఎన్నికలలో మల్లాడి కృష్ణారావుకి యానం నియోజకవర్గ ప్రజలు తగిన బుద్ధి చెబుతారని యానాం ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు.

# వరద బాధితులను ఆదుకునేందుకు.

### వైపాలెం నుంచి రెండు స్కూల్ బస్సులు తరలింపు




యర్రగొండపాలెం (**అఖండ భూమి**)
విజయవాడ మహానగరం తుఫాను ప్రభావంతో అతలాకుతలమై ప్రజలకు కనీసం ఆహారం అందక, నిత్యావసర సరుకులు లేక తీవ్ర ఇబ్బయలు పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం, దాతలు అందజేసిన నిత్యావసర సరుకులు, ఆహార పొట్లాలు, మంచినీళు తదితర వాటిని విజయవాడ నగరానికి తరలించి ఆభాగ్యులకు అందజేయాలనే మంచి ఉద్దేశంతో యర్రగొండపాలెం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో మాట్లాడి సోమవారం రెయిన్బో ఉన్నత ఉన్నత పాఠశాల, నలంద ఉన్నత పాఠశాలలకు చెందిన రెండు స్కూల్ బస్సులను ఒంగోలులోని కలెక్టరేటకు తరలించారు. ఈ సందర్భంగా ఎంఈవో పి ఆంజనేయులు మాట్లాడుతూ వరద నీటితో సర్వస్వం కోల్పోయి ఇబ్బందులు పడుతున్న బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావడం శుభ పరిణామమన్నారు. ఈ నేపథ్యంలోనే జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన నిత్యావసర వస్తువులు, ఆహార పొట్లాలు, వాటర్ బాటిళ్లు తదితర వాటిని ఒంగోలు కేంద్రంగా కలెక్టరేట్ నుంచి నేరుగా వరద బాధితులకు అందించేందుకు ఈ బస్సులను పంపినట్లు తెలిపారు. వరద బాధితుల సహాయార్థం బస్సులను విజయవాడ తరలించేందుకు సహకరించిన రెయిన్బో ఉన్నత పాఠశాల చైర్మన్ దొంతా కిరణ్ గౌడ్, నలంద ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ఎం పద్మజా ఓబుల్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-2 మల్లు నాయక్, సిఆర్పిలు కోటి, మూర్తి, యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కు 115 అర్జీలు

## ప్రజా సమస్యలను పరిశీలించి

## వీలైనంత త్వరలో పరిష్కారం చూపాలి.

## జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి



అమలాపురం (**అఖండ భూమి**)
ప్రజా సమస్యలకు అర్జీ దారు లు సంతృప్తి చెందే విధంగా పూర్తి స్థాయిలో పరిష్కారమా ర్గాలు చూపాలని జిల్లా స్థాయి అధికారులకు జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి ఆదేశించా రు.సోమవారం స్థానిక కలెక్టరే ట్లో నిర్వహించిన ప్రజా సమస్య ల పరిష్కార వేదిక కార్యక్రమం లో అర్జీదారులతో మర్యాద పూర్వకంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడి వారి సమస్య లు అడిగి తెలుసుకొని అర్జీలు స్వీకరించారు ఈ ప్రజాసమస్య ల పరిష్కార వేదికలో సుమారు గా 115 అర్జీలను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషా%శీ%తి డిఆర్డి ఏ పిడి డాక్టర్ శివశంకర్ ప్రసాద్ జిల్లా నీటి యజమాన్య సంస్థ పిడి వి మధుసూదన్, ఎస్ డి సి వి మదన్ మోహన్ రావు జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఎం ఝాన్సీరాణి లు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లా డుతూ ప్రజా సమస్యల పరి ష్కార వేదికలో అందిన ఫిర్యా దులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా విచారించి నిర్దేశిత గడువులో గా పరిష్కరించాలని సూచిం చారు. ఒకసారి సమర్పించిన అర్జీలు మరల పునరావృతం కాకుండా జిల్లా స్థాయి అధికా రులు పటిష్ఠమైన చర్యలు చేపట్టాలన్నారు.పెండింగ్లో ఉన్న అర్జీలను వెంటనే పరిష్కరించా లని ఆదేశించారు.అధికారు లందరూ అంకితభావంతో పని చేసి ప్రజా సమస్యల పరిష్కా రంలో కీలకంగా వ్యవహరించా లని సూచించారు.కొన్ని సమ స్యలకు అందుబాటులో ఉన్న అధికారులతో చర్చించి తగు పరిష్కార మార్గాలు అక్కడి కక్కడే చూపారు.ప్రజా సమస్య ల పరిష్కార వేదిక కార్యక్రమా నికి మరింత ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాల న్నారు.శాఖల వారీగా వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని,ఏ స్థాయిలో పరిష్కరించాల్సిన సమస్యల కు ఆ స్థాయిలోనే పరిష్కార మార్గాలు చూపాలని జిల్లా కేంద్రం వరకు అర్జీదారులు రావాల్సిన అవసరం లేకుండా అధికారులు పటిష్టమైన చర్య లు చేపట్టాలన్నారు.జిల్లా స్థాయిలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.మండల స్థాయిలో సమస్యలను మండ ల స్థాయిలోనే పరిష్కరించేం దుకు అధికారులు అంతా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాల న్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి. బోసు బాబు,జిల్లా మత్స్య శాఖ అధికారి ఎన్ శ్రీనివాస్,డి సి హెచ్ ఎస్ కార్తీక్ రెడ్డి, డీఈవో కమల కుమారి, డిఎస్ఓ పాపా రావు, సిపిఓ వెంకటేశ్వ ర్లు,డి ఐ పి ఆర్ ఓ కె లక్ష్మీనారాయ ణ,వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు, వికాస జిల్లా మేనేజర్ జి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాయి గణపతి శ్రీనివాస అంబులెన్స్ యూనియన్ వినాయక ఉత్సవ నిమజ్జన ం..




(అనకాపల్లి జిల్లా) నర్సీపట్నం, (**అఖండ భూమి**)
నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి సంబంధించి సాయి గణపతి శ్రీనివాస అంబులెన్స్ యూనియన్ డ్రైవర్స్ మరియు ఓనర్స్ అసోసియేషన్ వినాయక ఉత్సవ వేడుకల నిమజ్జనం కార్యక్రమం ని జరిపామని తెలియపరచడం జరిగింది. ఈ సందర్భంగా సిద్ధి వినాయక గణపతి అంబులెన్స్లతో స్థానిక నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ దగ్గర నుండి బయలుదేరిన ఊరేగింపుగా ఈ కార్యక్రమంలో ఎండపల్లి లో నిమజ్జనం చేశామని తెలియజేశారు.ఈ సందర్భంగా అంబులెన్స్ డ్రైవర్లు ఓనర్స్ వినాయక ఉ త్సవ నిమజ్జనం వేడుకలను ఊరేగింపుగా ఘనంగా నిర్వహించడం జరిగిందని జరిగిందని తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి అంబులెన్స్ డ్రైవర్లు పలువురు పాల్గొన్నారు అని తెలియపరిచారు.

# వరదనీటి తాకిడి లేకుండా రక్షణ చర్యలు చేపట్టండి

## ఇంజినీరింగ్ అధికారులతో సమావేశమైన కమిషనర్ భావన



కాకినాడ (**అఖండ భూమి**)-
భారీ వర్షాలతో గాడేరు,బిక్కవోలు డ్రెయిన్లు, కాలువల్లో వరద నీరు పోటెత్తే సూచనలు ఉన్న నేపథ్యంలో అధికారులు తక్షణం రక్షణ చర్యలు చేపట్టాలని, వరదనీటి ప్రభావం కాకినాడ నగరానికి లేకుండా చూడాలని నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. సోమవారం రాత్రి కమిషనర్ అడిషనల్ కమిషనర్ టీకే.సుధాకర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.మనోహర్,ఎస్ఈ సత్యకుమారి,ఈఈ మాధవి, ఇంజినీరింగ్ విభాగ అధికారులతో అత్యవసరంగా సమావేశమయ్యారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గాడేరు, బిక్కవోలు డ్రెయిన్లలో నీటి ప్రవాహాన్ని అంచనా వేసుకుంటూ.. ఇరిగేషన్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ.. కాకినాడ నగరానికి వరద తాకిడి లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ముంపు నీరు దారి మళ్లించే చర్యలు చేపట్టాలన్నారు. నగరంలో ముఖ్యంగా వర్షం, ముంపు నీరు చేరే అవకాశం ఉన్న 24, 25, 26, 37, 39, 43, 48 డివిజన్లలో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం కమిషనర్ భావన, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి కాకినాడకు వచ్చే గాడేరు, బిక్కవోలు డ్రెయిన్లలో నీటి ప్రవాహాన్ని పరిశీలించారు.

# దుమ్ముల పేట శివారు ప్రాంతానికి విద్యుత్తు దీపాలు వేయించండి చోడిపల్లి సతీష్

## కమిషనర్ భావనకు విన్నపం

కాకినాడ (**అఖండ భూమి**)
కాకినాడ సిటీ 10వ డివిజన్ దుమ్ములపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జి చోడిపల్లి సతీష్ విద్యుత్ దీపాల కొరకు కాకినాడ శివారు ప్రాంతమైన దుమ్ములపేట నుండి కుంభాభిషేకం చేపల రేవు వరకు విద్యుత్ దీపాలు ఒక్కటి కూడా వెలగడం లేదు మున్సిపల్ కార్పొరేషన్ లో విద్యుత్ శాఖ అధికారులు ఏఈకి ఎన్నిసార్లు విన్నవించినప్పటికీ ఫలితం లేదని సతీష్ అన్నారు. ఆ రోడ్డులో పగలు,రాత్రి తేడా లేకుండా దుమ్ములపేట,పర్లోపేట,కొత్త కాకినాడ గొడారిగుంటకు చెందిన మత్స్యకార ప్రజలు చేపల వేటకు కాలినడకన నడుచుకుంటూ వెళ్తుంటారని,ఆ రోడ్డులో పోర్టుకి వెళ్లి వచ్చే మార్గం కావడంతో అనేక ద్విచక్ర వాహనాలు,లారీలు, ఇతర భారీ వాహనాలు తిరుగుతూ ఉంటాయి
ఆ రోడ్డంతా చిమ్మ చీకటిగా ఉండటంతో అనేక ప్రమాదాలు జరిగి మత్స్యకారుల ప్రాణాలు పోతున్నాయి.తమరు చొరవ తీసుకుని ఆ విద్యుత్ స్తంభాలకు లైట్లు వేయించి ప్రమాదాలను నివారించాలని చోడిపల్లి సతీష్ కోరారు.

# ఎమ్మెల్యే చేతులు మీద బేబీ సైకిల్ గిఫ్ట్ గా ఇచ్చిన

## అనపర్తి సచివాలయం -2 టీడీపీ నాయకులు



అనపర్తి - (**అఖండ భూమి**)
నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఎన్నికలలో విజయం సాధిస్తే మురళి కుమార్తె చిరంజీవి వీరుళ్ల యశస్వి కి సైకిల్ గిఫ్ట్ గా ఇస్తామని అనపర్తి సచివాలయం - 2 టిడిపి నాయకులు మాట ఇచ్చారు. ఈ రోజు ఆ మాట ప్రకారం అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేతులు మీదుగా చిన్నారి వీరుళ్ల యశస్వి కి సైకిల్ గిఫ్ట్ గా అందచేసిన అనపర్తి సచివాలయం - 2 టిడిపి నాయకులు.లి